క్లుప్తంగా

క్రీడలతో మానసిక ఉల్లాసం

పెద్దమండ్యం: క్రీడలతో మానసిక ఉల్లాసం కలుగుతుందని ఎండీసీ అధ్యక్షుడు గుర్రం రమేష్ అన్నారు. స్థానిక మోడల్ పాఠశాలలో శుక్రవారం విద్యార్థులకు ప్రభుత్వం ద్వారా వచ్చిన క్రీడా సామగ్రిని అందజేశారు. ప్రతి విద్యార్థి చదువుతో బాటు క్రీడలలో రాణించాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం నాడు–నేడు కార్యక్రమం ద్వారా పాఠశాలల్లో విద్యార్థులకు మెరుగైన మౌలిక వసతులు కల్పించిందన్నారు. విద్యార్థులు క్రీడల్లో రాణించాలనే లక్ష్యంతో ప్రతి పాఠశాలకు క్రీడాసామగ్రిని ప్రభుత్వం అందజేస్తున్నట్లు తెలిపారు. అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. పాఠశాల ఆవరణంలో ఈ సందర్భంగా మొక్కలు నాటారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ రామాంజులు నాయక్, సర్పంచ్ సోదనపల్లె బాషా, ఎంపీటీసీ సభ్యులు మంచూరి జయరాం, కో ఆప్షన్ మెంబర్ ఖాదర్‌వలి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సారావిక్రేత అరెస్టు

తంబళ్లపల్లె: సారా విక్రేతను శుక్రవారం అరెస్టు చేసినట్లు ఎస్‌ఐ లోకేష్‌రెడ్డి తెలిపారు. ఆయన కథనం మేరకు వివరాలిలా.. కోటకొండ ఎగువసుగాలి తండాకు చెందిన శీనానాయక్ విక్రయించేందుకు నాటుసారాను సిద్ధం చేయగా ఎస్‌ఐ సిబ్బందితో దాడిచేసి అదుపులోకి తీసుకున్నారు. అతని వద్ద 9 లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

10 లీటర్ల సారా సీజ్

కలకడ : పది లీటర్ల సారా సీజ్ చేసి వ్యక్తిని అరెస్ట్ చేసినట్లు ఎస్‌ఐ తిప్పేస్వామి తెలిపారు. శుక్రవారం మండలంలోని కోన గ్రామానికి చెందిన రమేష్ రాతిగుంటపల్లె సమీపంలోని కోన క్రాస్ వద్ద విక్రయించడానికి సిద్ధంగా సారా కలిగి ఉన్నట్లు సమాచారం అందడంతో ఎస్‌ఐ తన సిబ్బంది నాగరాజ, రమేష్, తదితరులతో దాడి చేశారు. సారా సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ తెలిపారు.

పంచాయతీరాజ్ సేవలపై శిక్షణ

తంబళ్లపల్లె: స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో శుక్రవారం పంచాయతీ కార్యదర్శులకు పంచాయతీరాజ్ శాఖ, సేవల నిర్వహణపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. రీసోర్సు పర్సన్లు రాజశేఖర్‌నాయక్, నరసింహులు గ్రామ పంచాయతీలలో గ్రామ సభల నిర్వహణ, తీర్మానాలు, ఆదాయ వనరులు, అభివృద్ధి కార్యక్రమాల నిర్వహణ, పంచాయతీ వనరుల సమీకరణ తదితర అంశాలపై కార్యదర్శులకు వివరించారు.

రామసముద్రం: గ్రామ పంచాయతీ పరిపాలనపై స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీవో నారాయణస్వామి, ఈవోపీఆర్‌డి సుధాకర్‌రెడ్డిలు శిక్షణ ఇచ్చారు. గ్రామ పంచాయతీ పరిపాలన , సమావేశాలు , పన్నుల చెల్లింపులు , రికార్డుల నిర్వహణ గురించి తెలియజేశారు. గ్రామ పంచాయతీ పరిపాలనపై నిర్లక్ష్యం వహించరాదని సచించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు , డిజిటల్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

పేదలకు అన్నదానం

బి.కొత్తకోట: మాజీ ఎంపీపీ, వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షులు పాగొండ ఖలీల్ జన్మదినం సందర్భంగా శుక్రవారం బి.కొత్తకోటలో పార్టీ శ్రేణులు పలు కార్యక్రమాలు నిర్వహించారు. పేదలకు అన్నదానం చేశారు. సామాజిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పాలు, పండ్లు పంపిణీ చేశారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఎన్.ప్రదీప్‌రెడ్డి, జెడ్పీటీసీ రామచంద్ర, సర్పంచు వెంకటరమణ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎస్.అయూబ్, ఎంపీటీసీ రామసుబ్బారెడ్డి, సహకార సంఘ చైర్మన్ బలరాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అయోధ్య అక్షింతలు గ్రామాలకు పంపిణీ

తంబళ్లపల్లె: అయోధ్య అక్షింతలు గ్రామాలకు శుక్రవారం పంపిణీ జరిగింది. మండల కేంద్రంలోని రామాలయంలో రాజశేఖర్‌రెడ్డి, గంధర్వ రెడ్డి, నారాయణరెడ్డి, భాస్కర్‌రెడ్డిల ఆధ్వర్యంలో అర్చకులు, శ్రీనివాసులు సంప్రదాయబద్ధంగా అక్షింతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పురవీధుల్లో ఊరేగింపుగా తీసుకెళ్లారు. మండలంలోని కళాకారులు పాల్గొన్నారు.

నీట మునిగిన వరిపంటను కాపాడుకోండి



దెబ్బతిన్న వరిపంటను పరిశీలిస్తున్న అధికారులు

పీలేరురూరల్ : ఇటీవల కురిసిన తుపాన్ ప్రభావంతో నీట మునిగిన వరిపంటను కాపాడుకోవాలని కలికిరి కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ జి.ఎస్. పాండురంగ అన్నారు. శుక్రవారం మండలంలోని దొడ్డిపల్లె పంచాయతీలో విస్తృతంగా పర్యటించి నీటమునిగిన వరిపంటను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలువల ద్వారా నీటిని తొలగించాలని సూచించారు. వరిధాన్యం మొలకెత్తకుండా, రంగుమారకుండా నివారించడానికి ఉప్పు ద్రావణంను పిచికారి చేయాలని తెలిపారు. తుఫాన్ ప్రభావం పంటనష్టాన్ని అంచనావేశారు. ఈ కార్యక్రమంలో కేవీకే శాస్త్రవేత్త సోమశేఖర్ బాబు, ఏవో రమాదేవి, ఆర్‌బీకే ఇన్‌చార్జి మాధురి, రైతులు పాల్గొన్నారు.

మహిళా శక్తితో సాధికారత

- ఎస్సీ, ఎస్టీ మహిళల జీవనోపాధికి ఊతం
- సున్నా వడ్డీకే రుణాలు, ఆటో రిక్షాల కొనుగోలుకు ప్రోత్సాహం
- సామాన్య ప్రజల సమస్య పరిష్కారానికే జగనన్నకు చెబుదాం
- ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి



ఉన్నతి–మహిళా శక్తి ఆటోలను అందిస్తున్న ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి

వాల్మీకిపురం: ఎస్సీ, ఎస్టీ మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఉన్నతి – మహిళా శక్తి అనే ప్రత్యేక పథకం ద్వారా వారి జీవనోపాధికి సున్నా వడ్డీకే ఆటో రిక్షాలు అందిస్తోందని ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఉన్నతి–మహిళాశక్తి పథకాన్ని ప్రారంభించి నలుగురు ఎస్సీ, ఎస్టీ మహిళలకు ఆటోలను ఎమ్మెల్యే చేతుల మీదగా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ మహిళల జీవనోపాధికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఉన్నతి–మహిళా శక్తి పథకాన్ని ప్రవేశపెట్టారన్నారు. మహిళల జీవనోపాధికి ఇది ఎంతో దోహదపడుతుందన్నారు. ఆటో నడుపుకోవడం ద్వారా రోజువారి ఆదాయంతో ఆర్థికాభివృద్ధి సాధించేందుకు వీలుంటుందన్నారు. లబ్ధిదారులపై ఎటువంటి భారం లేకుండా సులభవాయిదాల్లో రుణాలు చెల్లించుకుంటూ కుటుంబాలను పోషించుకోవాలన్నదే ప్రభుత్వ ధ్యేయమన్నారు. ఆటో కొనుగోలు సమయంలో లబ్ధిదారులు 10 శాతం వాటా చెల్లిస్తే 90 శాతం వడ్డీలేని రుణం అందిస్తామన్నారు. అలాగే సామాన్య ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు జగనన్నకు చెబుదాం కార్యక్రమం నిర్వహించి, ప్రజలు జిల్లా కేంద్రానికి వెళ్లకుండా మండల స్థాయిలోనే సమస్యలను పరిష్కరిస్తున్నారన్నారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్, ఆర్‌డీఓ మురళి, డిఎల్‌పివో నాగరాజ, డిఎల్‌డివో లక్ష్మీపతి, మండల ప్రత్యేక అధికారి శివరామమూర్తి, డీఆర్‌డీఏ పీడీ సత్యనారాయణ, డీపీఎంలు రూతు, వెంకట్రమణ, లక్ష్మీప్రసాద్ రెడ్డి, ఏపీఎంలు నరసింహులు, సుజాత, జెడ్పీటీసీ నిర్మల, వైస్ ఎంపీపీలు వెంకట్రమణ, కిరణ్‌కుమార్, సర్పంచ్ గంగులమ్మ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి పథకం లబ్ధిదారునికి అందించాలి

కలకడ : ప్రతి ప్రభుత్వ పథకం అర్హులైన ప్రతి లబ్ధిదారునికి అందించడమే లక్ష్యంగా అధికారులు, ప్రజాప్రతినిధులు పనిచేయాలని ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని రాతిగుంటపల్లె పంచాయతీ శ్రీనివాసపురంలో గడపగడపకు మనప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొని ఇంటింటికి పర్యటించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఒంటరి వృద్ధులకు ఉన్న బియ్యం కార్డులు తొలగింపుపై ఫిర్యాదులు అందగా వెంటనే స్పందనలో దరఖాస్తు చేయాలన్నారు. ఎమ్మెల్యే ప్రత్యేక నిధుల నుంచి కత్తివారిపల్లెకు రూ.12లక్షలు గోపాలపురానికి రూ.8 లక్షలు కేటాయించి అభివృద్ధి పనులు చేయడానికి అంచనాలు సిద్ధం చేయాలని సిబ్బందిని ఆదేశించారు. కార్యక్రమంలో ఎంపీపీ శ్రీదేవి, సింగల్‌విండో అధ్యక్షుడు వెంకట్రమణరెడ్డి, కన్వీనర్ కమలాకర్‌రెడ్డి, సర్పంచ్ రామచంద్ర, నాయకులు రెడ్డెప్ప, వెంకట్రమణరెడ్డి, మద్దిపట్ల వెంకట్రమణనాయుడు, దొరస్వామి, హరినాథరెడ్డి, మధుసూదన్‌రెడ్డి, మాదవరెడ్డి, సుబ్రమణ్యం, ఎంపీడీఓ పరమేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జగన్‌తోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం

కలకడ : వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డితోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని ముడియంవారిపల్లె సచివాలయం పరిధిలో సర్పంచ్ శాంతమ్మ అధ్యతక్షన నిర్వహించిన ఏపీకి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జెండ, సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించారు. ఎన్నికల హామీలో 99 శాతం నెరవేర్చిన ఘనత ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. కార్యక్రమంలో నాయకులు, అధికారులు, వలంటీర్లు పాల్గొన్నారు.

చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలి

కలికిరి: విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు ముఖ్యమేననీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు. స్థానిక ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో 26వ రీజనల్ ఇంటర్ పాలిటెక్నిక్ స్పోర్ట్స్ మీట్ (ఐపీజీఎస్‌ఎం–2023) ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థికి కళాశాల దశ ఎంతో కీలకమని, చదువుతో పాటు క్రీడలలోనూ రాణిస్తే మానసికంగా, శారీరకంగా ధృడంగా ఉండటంతో పాటు భవిష్యత్తుకు బాటలు వేసుకున్నట్లువుతుందని పేర్కొన్నారు. ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో సీఎం జగన్ మోహన్ రెడ్డి విద్యకు ప్రథమ ప్రాధాన్యతనిస్తున్నారని, ఉన్నత విద్య చదువుతున్న విద్యార్థులకు విద్యాదీవెన, వసతిదీవెన అందిస్తున్నట్లు తెలిపారు. అనంతరం క్రీడా పోటీలను ప్రారంభించారు. క్రీడలలో గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలని కోరారు. ఎస్వీయూ రీజియన్ ఆర్జేడీ నిర్మల్ కుమార్ ప్రియా మాట్లాడుతూ ఉమ్మడి చిత్తూరు జిల్లా పరిధిలోని 12 ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలల నుంచి 330 మంది విద్యార్థులు క్రీడలలో పాల్గొంటున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్రీనివాసులు, ఎంపీపీ నూర్జహాన్, జెడ్పీటీసీ సభ్యురాలు పద్మజ, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ రమేష్‌కుమార్‌రెడ్డి, సీకాం విద్యాసంస్థల చైర్మన్ సురేంద్రనాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రైతుల రుణాలు రీషెడ్యూల్ చేయాలి

– ఎంపీపీ గుర్రం పూర్ణచంద్రిక



మాట్లాడుతున్న ఎంపీపీ గుర్రం పూర్ణచంద్రిక

పెద్దమండ్యం: బ్యాంకుల ద్వారా రైతులు తీసుకున్న రుణాలను రీషెడ్యూల్ చేయాలని ఎంపీపీ గుర్రం పూర్ణచంద్రిక ప్రభుత్వాన్ని కోరారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో శుక్రవారం ఎంపీపీ అధ్యక్షతన మండల సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా శాఖల ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధి పనులపై సమావేశంలో అధికారులు వివరించారు. ఎంపీపీ మాట్లాడుతూ ప్రభుత్వం తీవ్ర వర్షాభావం కారణంగా తీవ్ర కరువు మండలంగా ప్రకటించిందని అన్నారు. ఈ క్రమంలో పంట రుణాలు తీసుకున్న రైతుల నుండి వడ్డీ తీసుకొని, రుణాలు రీ షెడ్యూల్ చేయాలని కోరారు. ఈ మేరకు సమావేశంలో సభ్యులు ఆమోదించారు. ఈ విషయాన్ని సంబంధిత అధికారులు జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లాలన్నారు. మండలంలోని దిగువపల్లె, ముసలికుంట గ్రామాలలో అర్హులైన 61 మంది రైతులకు అసైన్డ్ పట్టాలు ఇస్తున్నట్లు డిప్యూటీ తహసీల్దార్ తెలిపారు. భూముల సర్వే కోసం రైతులు ఇబ్బందులు పడుతున్నారని సభ్యులు డీటీ దృష్టికి తెచ్చారు. అలాగే బీఎల్‌వోలు ఓటర్ల నమోదు, మార్పులు, చేర్పుల విషయంలో నిబంధనలు పాటించడం లేదని సభ్యులు ఆరోపించారు. మండలంలో వ్యవసాయ సర్వీసుల కోసం దరఖాస్తు చేసుకున్న రైతులకు సకాలంలో ట్రాన్స్‌ఫార్మర్‌లు పంపణీ చేసినట్లు ఏఈ శంకర్‌రెడ్డి తెలిపారు. హౌసింగ్ ద్వారా మండలంలోని 17 గ్రామ పంచాయతీలలో పక్కాగృహాలు నిర్మించుకొన్న లబ్ధిదారులకు రూ. 18 కోట్లు చెల్లించినట్లు ఏఈ తెలిపారు. పీఆర్ ద్వారా గ్రామీణ రోడ్లు, సిమెంటు రోడ్లు నిర్మాణం పనులు చేపట్టినట్లు ఏఈ షాబాజ్ తెలిపారు. రాయితీపై పాడి రైతులకు చాఫ్‌కట్టర్‌లు పంపిణీ చేస్తున్నట్లు డాక్టర్ ఉస్మాన్ తెలిపారు. ఉపాధి హామీ ద్వారా రూ. కూలీలకు రూ. 8 కోట్లు చెల్లించినట్లు ఏపీవో మురళి తెలిపారు. వాటర్‌షెడ్ ద్వారా చేపట్టిన పనులకు సామాజిక తనిఖీ నిర్వహించనున్నట్లు పీవో రఫీందర్ తెలిపారు. మండలంలోని కలిచెర్ల నుండి నక్కలవారికోటకు ఆర్‌టీసీ బస్సు సర్వీసు నడపాలని సభ్యులు కోరారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ పీరమ్మ, వైస్ ఎంపీపీ టి జయచంద్రారెడ్డి, ఎంపీడీఓ శ్రీధర్‌రావు, డిప్యూటీ తహసీల్దార్ రవినాయక్, ఎండీసీ అధ్యక్షుడు గుర్రం రమేష్, సర్పంచ్‌లు మొలకబయ్యారెడ్డి, సోదనపల్లె బాషా, కంటి విశ్వనాథరెడ్డి, ఎంపీటీసీలు రుక్మాంగధరెడ్డి, ఎం. జయరాం, వై నరసమ్మ, శారదమ్మ పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధే లక్ష్యం కావాలి



మాట్లాడుతున్న డీఎల్‌పీఓ నాగరాజు

కురబలకోట: గ్రామాభ్యుదయానికి సర్పంచులతో కలసి గ్రామ కార్యదర్శులు పాటుపడాలని మదనపల్లె డీఎల్‌పీఓ నాగరాజు సూచించారు. కురబలకోట మండల పరిషత్ మీటింగ్ హాల్‌లో పంచాయతీ రాజ్ సర్వీసెస్‌పై శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ పంచాయతీ రాజ్ వ్యవస్థ దేశంలో పురాతనమైనదన్నారు. గ్రామ రాజ్యం ద్వారా రామ రాజ్యం రావాలని గాంధీజీ కలలు కన్నారన్నారు. పల్లె సీమలే దేశానికి పట్టుగొమ్మలని, గ్రామాలు బాగుంటే దేశం బాగున్నట్టేనని ఆయన విశ్వసించారన్నారు. అందుకే గ్రామాలకు పటిష్టమైన వ్యవస్థ ఏర్పాటైందన్నారు. రాజ్యాంగం కూడా విస్తృత అధికారాలు ఇవ్వడంలో ప్రాధాన్యత ఇచ్చిందన్నారు. వీధిలైట్లు, పారిశుధ్యం, తాగునీరు తదితర సౌకర్యాలు కల్పించాలన్నారు. విధులు, బాధ్యలు సక్రమంగా నిర్వహించి గ్రామాభివృద్ధిలో ప్రజలను భాగస్వామ్యలను చేయాలన్నారు. మెరుగైన సేవలు అందించి ప్రజల మన్ననలు పొందాలన్నారు. ఎంపీపీ బి. దస్తగిరి, ఎంపీడీఓ దిలిప్‌కుమార్, షుకూర్, శేషగిరి కుమార్ పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి పంచాయతీరాజ్ సేవలు

మదనపల్లె: మహాత్మాగాంధీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం సాధ్యమయ్యేలా గ్రామాల అభివృద్ధి కోసమే పంచాయతీరాజ్ సేవలు ఉన్నాయని ఎంపీడీఓ భానుప్రసాద్ అన్నారు. శుక్రవారం ఎంపీడీఓ కార్యాలయంలో పంచాయతీరాజ్ ఉద్యోగులకు ఒక రోజు శిక్షణ కార్యక్రమం జరిగింది. ఆయన మాట్లాడుతూ పంచాయతీరాజ్ సేవలతో గ్రామీణ ప్రజలకు అనేక అభివృద్ధి ఫలాలు, సంక్షేమ పథకాలు అందుతాయన్నారు. ఈవోపీఆర్డీ వెంకటసుబ్బయ్య, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం

మదనపల్లె సిటీ: బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని ప్రభుత్వ మహిళా డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ కృష్ణవేణి అన్నారు. శుక్రవారం కాలేజీలో కేంద్ర ప్రభుత్వ కార్యక్రమంలో భాగంగా బాల్య వివాహాలకు వ్యతిరేకంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ పేదరికం, అవగాహన లోపం, నిరక్ష్యరాస్యతతో బాల్యవివాహాలు జరుగుతున్నట్లు తెలిపారు. చట్ట ప్రకారం 18 సంవత్సరాలు నిండని వారు అర్హులన్నారు. ఐసీడీఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ సుజాత మాట్లాడుతూ కరోనా తరువాత బాల్యవివాహాలు పెరిగినట్లు తెలిపారు. విద్యార్థులకు బాల్య వివాహాల వల్ల జరిగే నష్టాలు గురించి తెలియజేశారు. కార్యక్రమంలో ఐసీడీస్ సూపర్‌వైజర్లు శాంతమ్మ, చంద్రకాంత, ఫోర్డు రాధమ్మ, మెంటర్ రామమూర్తి, అధ్యాపకులు మెహన్‌వల్లి, విష్ణుప్రియ తదితరులు పాల్గొన్నారు.

వన్‌టౌన్ పోలీసుస్టేషన్ తనిఖీ చేసిన ఎస్పీ



మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ కృష్ణారావు

మదనపల్లె: మదనపల్లె వన్‌టౌన్ పోలీసుస్టేషన్‌ను శుక్రవారం జిల్లా ఎస్పీ కృష్ణారావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టేషన్‌లో రికార్డులను పరిశీలించారు. కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పెండింగ్‌లో ఉన్న కేసులపై దర్యాప్తు మరింత వేగవంత చేయాలని సిఐలను ఆదేశించారు. మద్యం, గంజాయి అక్రమ రవాణా విక్రయాలు, దొంగతనాలతో పాటు అసాంఘిక కార్యక్రమాలపై ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు. రోడ్డు ప్రమాదాలు, ట్రాఫిక్ సమస్యలపై మరింత దృష్టి సారించాలన్నారు. కార్యక్రమంలో సీఐలు వలీబాషా, శేఖర్, ఎస్‌ఐలు హరిహర ప్రసాద్, రవికుమార్, సుధాకర్ పాల్గొన్నారు.

నూతన నియామకం

తంబళ్లపల్లె: జిల్లా ప్రజా సంకల్పవేదిక ఆర్‌టీఐ కమిటీ ఉపాధ్యక్షుడిగా మండలంలోని బురుజుపల్లెకు చెందిన మల్లికార్జున ఎంపికయ్యారు. ఆర్‌టీఐ రాష్ట్ర అధ్యక్షులు ఎం.రంగసాయిరెడ్డి మల్లికార్జునను నియమిస్తూ నియామక ఉత్తర్వులు అందజేశారు.

జీడీఎస్ ఉద్యోగులు సమ్మెకు సిద్ధం

పెద్దతిప్పసముద్రం: న్యాయ పరమైన డిమాండ్ల పరిష్కారం కోసం జీడీఎస్ ఉద్యోగులు ఈ నెల 12 నుంచి నిరవధిక సమ్మెకు సిద్ధమయ్యారు. ఈ నేపథ్యంలో ఏఐజీడీఎస్‌యూ, ఎన్‌యూజీడీఎస్‌యూ పిలుపు మేరకు మదనపల్లి బ్రాంచ్ జీడీఎస్‌యూ సెక్రటరీ శివప్రసాద్ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక సబ్ పోస్ట్‌మాస్టర్ రెడ్డిశేఖర్‌కు డిమాండ్లతో కూడుకున్న వినతి పత్రాన్ని అందజేశారు. సివిల్ సర్వెంట్ హోదాతో పాటు 8 గంటల పని భారం తగ్గించాలని, అదనపు సర్వీసు ఇంక్రిమెంట్ల మంజూరు, రూ.5 లక్షలకు గ్రూపు ఇన్సూరెన్ పెంచాలని, కమలేష్ చంద్ర కమిటి సిఫార్సు అమలు చేయాలని, తాత్కాలిక పెన్షన్ సౌకర్యం కల్పించాలని, ఏడవ వేతన కమిటిలోని అన్ని అంశాలను అమలు చేయాలన్న డిమాండ్ల పరిష్కారించాలన్నారు. సమ్మెను జీడీఎస్ ఉద్యోగులందరూ విజయవంతం చేయాలని పేర్కొన్నారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన



మోదీ ప్రసంగాన్ని వీక్షిస్తున్న ప్రజలు, అధికారులు

పెద్దతిప్పసముద్రం: వికసిత్ భారత్ సంకల్ప యాత్రలో భాగంగా శుక్రవారం మండలంలోని అంకిరెడ్డిపల్లి, పీటీఎంలలో కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. అన్ని శాఖల మండల స్థాయి అధికారులు పథకాల గురించి క్షుణంగా విశదీకరించారు. పాఠశాల విద్యార్థులు సైతం భాగస్వాములయ్యారు. ప్రజా ప్రతినిధులు, నాయకులు మహమూద్, శివన్న, డ్రిప్ రమణ, భాగ్యమ్మ, తమక శంకర్, సయ్యద్‌బాషా, విశ్వనాథ్‌రెడ్డి, శివారెడ్డి, రవికుమార్‌తో పాటు ప్రోగ్రాం కోఆర్డినేటర్ మనోహర్ గౌడ్, బీజేపీ జిల్లా సెక్రటరి మల్లెం శివయ్య,కార్యం తదితరులు పాల్గొన్నారు.

ఈవీఎంలపై అవగాహన అవసరం



ఈవీఎం పనితీరు వివరిస్తున్న సెక్టోరియల్ ఆఫీసర్ నాగసుబ్బరాయుడు

తంబళ్లపల్లె: రానున్న ఎన్నికల్లో వినియోగించే ఈవీఎం మిషన్లపై ఓటర్లకు అవగాహన అవసరమని, అప్పుడే అనుమానాలకు తావులేకుండా ఓటు వేయవచ్చునని సెక్టోరియల్ ఆఫీసర్ నాగసుబ్బరాయుడు తెలిపారు. శుక్రవారం కన్నెమడుగు, మర్రిమాకులపల్లె, బేల్దారిపల్లె, రేణుమాకులపల్లె పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు ఈవీఎం మిషన్లపై అవగాహన కల్పించారు. ఓటు వేసే తీరుపై ప్రయోగాత్మకంగా వివరించారు. ఓటర్ బ్యాలెట్‌లో నచ్చిన వ్యక్తికి ఓటు వేసిన వెంటనే ఏడు సెంకడ్లపాటు వీవీ ప్యాట్‌లో పరిశీలించి నిర్ధారించుకోవచ్చున్నారు. అప్పుడే ఎలాంటి అనుమానాలకు తావు ఉండదన్నారు. కార్యక్రమంలో వీఆర్వో రూపేష్, ఈవీయంల డెమో ఆఫీసర్ కెవిన్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిలో తంబళ్లపల్లె ఆదర్శం

- రూ.600 కోట్లతో ప్రతిపల్లెకు తారురోడ్లు నిర్మించాం
- సాగునీటికి రూ.750 కోట్లతో రిజర్వాయర్
- ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి



బి.కొత్తకోటలో పర్యటిస్తున్న ఎమ్మెల్యే ద్వారకనాథరెడ్డి

బి.కొత్తకోట: అభివృద్ధి పనుల మంజూరు, వాటి పనులు పూర్తి చేయడంలో తంబళ్లపల్లె నియోజకవర్గం ఆదర్శంగా నిలుస్తోందని ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి అన్నారు. శుక్రవారం బి.కొత్తకోట నగర పంచాయతీలో విస్తృతంగా పర్యటించారు. అధికారిక, ప్రైవేట్ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. పార్టీ శ్రేణులతో సమావేశమయ్యారు. వివిధ అంశాలపై సమీక్షించి నాయకులు, కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ గత టీడీపీ పాలనలో నియోజకవర్గానికి ఏమి జరిగిందో ప్రజలు చూశారన్నారు. ప్రస్తుత ప్రభుత్వంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ఏ ప్రభుత్వంలోనూ అమలు కాలేదన్నారు. రహదారుల నిర్మాణంలో తంబళ్లపల్లె నియోజకవర్గం రాష్ట్రంలో మొదటిస్థానంలో ఉందన్నారు. ఇంతవరకు రూ.600 కోట్లకు పైబడి ఖర్చుచేసి తారురోడ్లు నిర్మించామని చెప్పారు. మట్టిరోడ్డు కనిపించకుండా మట్టిరోడ్లు అభివృద్ధి చేశామన్నారు. సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి, మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ మిథున్‌రెడ్డి సహకారంతో వందల కోట్ల అభివృద్ధి జరిగిందన్నారు. వైఎస్సార్ జిల్లా గండికోట రిజర్వాయర్ నుంచి జిల్లాలోని తంబళ్లపల్లె నియోజకవర్గంలోకి కృష్ణాజలాలు తరలించేందుకు రూ.5,034 కోట్లతో జీఎన్‌ఎస్‌ఎస్–హెచ్‌ఎన్‌ఎస్‌ఎస్ ప్రాజెక్టుల అనుసంధానం, రూ.1,925 కోట్లతో పుంగనూరు ఉపకాలువ విస్తరణ, రూ.750 కోట్లతో ముదివేడు వద్ద రెండు టీఎంసీల సామర్థ్యంతో రిజర్వాయర్ నిర్మాణపనులు చేపట్టడం జరిగిందన్నారు. బి.కొత్తకోటలో ఆర్టీసీ డిపో ప్రారంభానికి చర్యలు వేగంగా సాగుతున్నాయని చెప్పారు. భక్తులు ఊహించని విధంగా మల్లయ్య కొండ అభివృద్ధి చేశామన్నారు. కార్యక్రమాల్లో వైఎస్సార్‌సీపీ నాయకులు కొండా సిద్ధార్థ, సర్పంచులు నాగిరెడ్డి, సుబ్బిరెడ్డి, అంకిరెడ్డిపల్లె కృష్ణారెడ్డి, మాజీ వైస్‌ఎంపీపీ అరుణ్‌కుమార్‌రెడ్డి, బి.వెంకటరెడ్డి, సచివాలయాల కన్వీనర్ రెడ్డిహరి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ అయూబ్, సల్మాన్, సద్దాం, సలీం తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలతో పేదల అభ్యున్నతి



తుమ్మరకుంటలో సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న నాయకులు

పెద్దతిప్పసముద్రం: జగనన్న ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ మహమూద్, జెడ్పీటీసీ శివన్న, జేసీఎస్ కన్వీనర్ డ్రిప్ రమణ అన్నారు. వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని శుక్రవారం తుమ్మరకుంట సచివాలయంలో నిర్వహించారు. సదరు పంచాయతీకి వివిధ పథకాల ద్వారా మంజూరైన నిధులు, లబ్ధిదారుల సంఖ్యను వివరించారు. ఎంపీడీవో గిరిధర్‌రెడ్డితో పాటు సర్పంచ్ శివాల లోకేష్, వైఎస్సార్‌సీపీ నాయకులు శ్రీనివాసులు, ఓబుల్‌రెడ్డి, రామచంద్ర, వెంకటరెడ్డి, రామసుబ్బారెడ్డి, మునిరెడ్డి, ప్రదీప్, రవికుమార్, కిట్టన్న, విశ్వనాథ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మళ్లీ జగనే సీఎంగా కావాలి

కురబలకోట: రానున్న ఎన్నికల్లో వైఎస్ జగన్‌ను మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకుందామని ఎంపీపీ బి. దస్తగిరి, మండల పరిషత్ ప్రత్యేక ఆహ్వానితులు బైసాని చంద్రశేఖర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం పిచ్చలవాండ్లపల్లె, మట్లివారిపల్లెలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. వారు మాట్లాడుతూ ప్రజలకు దూరమైన చంద్రబాబు ఎప్పటికీ సీఎం కాలేరన్నారు. గత ఎన్నికల్లో రైతుల రుణమాఫీ, డ్వాక్రా రుణమాఫీ చేస్తానని ఆ వర్గాలను నిలువునా ముంచారన్నారు. సమాజంలో ముఖ్యమైన రైతులకు, మహిళలకు రుణ మాఫీ చేయక మాట తప్పిన బాబు మళ్లీ ఏముఖం పెట్టుకుని ఓట్లడుగుతారన్నారు.

దేశ రక్షణలో సైనికుల పాత్ర అమోఘం



మిట్స్ కళాశాలలో సైనిక దళాల పతాక దినోత్సవం

కురబలకోట: దేశ రక్షణలో సైనికుల పాత్ర అమోఘం, వారి సేవలు వెలకట్టలేనివని అంగళ్లు మిట్స్ ఇంజినీరింగ్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ రామనాథన్ అన్నారు. భారత సైనిక దళాల పతాక దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మాతృభూమి కోసం ధన, మాన, ప్రాణ, భవ బాంధవ్యాలను పణంగా పెట్టి సరిహద్దుల్లో సైనికులు పోరాడుతున్నారన్నారు. మనం నిద్రించినా వారు సరిహద్దుల్లో మేల్కొని అప్రమత్తంగా ఉంటూ శత్రు దేశాల నుంచి మనల్ని రక్షిస్తున్నారన్నారు.

'ఆడుదాం ఆంధ్ర' విజయవంతం చేయండి

తంబళ్లపల్లె: ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపీడీఓ సురేంద్రనాథ్, ఎంఈఓ త్యాగరాజు కోరారు. శుక్రవారం ఎంపీడీఓ కార్యాలయంలో ఆడుదాం ఆంధ్రా యాప్ నిర్వహణపై శిక్షణ ఇచ్చారు. రాయచోటి రీసోర్స్ పర్సన్లు రవీంద్ర, హరజర్‌అలీలు యాప్‌వినియోగం, క్రీడా కారుల టీమ్‌ల ఎంపిక, ఆటల నిర్వహణ, అవుట్ అయిన క్రీడాకారుని కారణాలు ఆన్‌లైన్‌లో పొందుపరిచే తీరుపై వివరించారు. పీడీలు, పీఈటీలు, సచివాలయ డిజిటల్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.